తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 14 మే 2026 | పేజీలు : 8



## ఘనంగా ముగిసిన జయంతి ఉత్సవాలు

### ఉత్సవ మూర్తిని గర్భగుడికి

**మల్యాల మే 13 (జనంసాక్షి)**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవ స్థానంలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా ముగిసాయి.స్వాముల మాలవిరమణ కార్యక్రమ కోసం దీక్ష మండపానికి తీసుకొచ్చిన ఉత్సవ మూర్తిని ఉత్సవాలు పూర్తికావడంతో బుధవారం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో స్వామి వారి ఉత్సవ మూర్తిని సేవలో గర్భగుడికి తరలించారు. అర్చకులు రఘు,ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము,జితేందర్ శ్రీకాంత్ తదితరులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి, ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు సునీల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

### వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి:**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్..కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జీఎం కాలనీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 30 రోజుల వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్‌జీ–1 జనరల్ మేనేజర్ లలితకుమార్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని..ఇందులో ఎంపికయిన వారికి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కూడా ప్రదానం చేయడం జరుగుతుందని జీఎం పేర్కొన్నారు.శిక్షణ కాలం మే 12 నుండి జూన్ 11 వరకు (30 రోజుల పాటు),వయోపరిమితి: 12 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల లోపు విద్యార్థులు.పెద్దపల్లి జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు.కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ క్రికెట్ క్రీడా శిక్షణ ద్వారా యువతకు వృత్తిపరమైన మెళకువలను నేర్పించడం ప్రధాన ఉద్దేశమని జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పివో హనుమంతరావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్‌కుమార్ యాదవ్, కోచ్‌లు సుదేష్, రాజ్‌కుమార్, శ్రీనాథ్, రవి, శేఖర్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని తదుపరి స్థాయి టోర్నమెంట్లకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ధాన్యం దిగుమతుల్లో జాప్యం వద్దు

### కలెక్టర్ ఆదేశం

- ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు అనుమతించొద్దు
- లారీ చేరిన 24 గంటల్లోపు ధాన్యం అన్‌లోడింగ్ పూర్తి చేయాలి
- హమాలీల సమస్య ఉన్న చోట వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలి
- పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు సుల్తానాబాద్ లోని పలు రైస్ మిల్లులను తనిఖీ చేసిన కలెక్టర్‌కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్,మే 13(జనంసాక్షి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి, పూసాల, సుగ్లాంపల్లి ప్రాంతాల్లో గల పలు రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం దిగుమతి, అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు.కాట్నపల్లిలోని పల్లా ఇండస్ట్రీస్, శివపార్వతి రైస్ మిల్, రీషి రైస్ మిల్, రంగనాథ రైస్ మిల్, శ్రీ రాజరాజేశ్వరీ రైస్ మిల్, పూసాల శివసాయి రైస్ మిల్, మణికంఠ రైస్ మిల్, సుగ్లాంపల్లి రాధారమణ రైస్ మిల్లులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు అనుమతించబోమని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే స్వీకరించాలని సూచించారు. లారీ రైస్ మిల్లుకు చేరిన 24 గంటల్లోపు ధాన్యం అన్‌లోడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. పీపీసీలు, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత లేదా ఇతర సమస్యలు ఉన్నచోట వెంటనే అవసరమైన చర్యలు తీసుకొని సమస్యను అధిగమించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.ఈ పర్యటనలో డీటీసీఎస్ మహేష్, రవీందర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారంలో కొనుగోలు కేంద్రంలో తనిఖీ**

**కోనరావుపేట(జనంసాక్షి):**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మర్తనపేట, నాగారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వెంటనే వాహనాల సంఖ్య పెంచాలని, ధాన్యానికి అనుగుణం గా వాహనాలను సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలు ఎప్పటి కప్పుడు రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి..

- ❍ బక్రీద్ పండుగ నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్..
- ❍ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలి..
- ❍ ప్రశాంత వాతావరణలో పండుగను జరుపుకోవాలి..




**గోదావరిఖని, జనంసాక్షి:**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) సి.వి.ఆనంద్ బుధవారం కమీషనర్ లు, జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి,వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు,అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని డిజిపి ఆదేశించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అంతేకాకుండా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణం నెలకొల్పాలని తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు.అన్ని చెక్ పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని, పోలీస్ సిబ్బంది, మునిసిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు అందరితో కో-ఆర్డినేషన్ పద్ధతిలో విధులు నిర్వహించాలని తెలిపారు. పశువుల సంతలలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని డిజిపి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ కిషోర్ కుమార్ ఝా,డీసీపీ ఎ.భాస్కర్, మంచిర్యాల, డీసీపీ రాంరెడ్డి, పెద్దపల్లి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, ఎసిపి ప్రకాష్, రమేష్ , ఎసిపి స్పెషల్ బ్రాంచ్ నాగేందర్‌గౌడ్, ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.




## 17న మాదిగ మహాశక్తి సభను
# విజయవంతం చేయండి

❍ మహాశక్తి నాయకులు కొంకటి లింగమూర్తి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఈనెల 17న పెద్దపల్లిలో జరిగే మాదిగ మహాశక్తి సభను మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని మాదిగ మహాశక్తి నాయకులు కొంకటి లింగమూర్తి అన్నారు.బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 17 (ఆదివారం)మాదిగ మహా శక్తి ఎంబి గార్డెన్ పెద్దపల్లిలో జరిగే సభకు మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు సారధ్యంలో ఆసంపల్లి శ్రీనివాస్,మామిడిపల్లి బాపయ్య,కొంకటి లింగమూర్తి ఆధ్వర్యంలో జరిగే సభను మాదిగలంతా హాజరై మాదిగ శక్తి చూపెట్టాలన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు వేయించుకొని సీట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.75 లక్షల మంది రాష్ట్రంలో మాదిగలు ఉన్నప్పటికీ జనాభా దామాస ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని, 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదన్నారు.అంటే మనకి ఇది ఎంతో అవమానకరమని,మాదిగలంతా మేల్కొని జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడానికి పెద్దపల్లిలోని ఎంబి గార్డెన్లో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే సభకు రామగుండం నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిరావాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో ఆర్నకొండ వెంకటేశ్వర్లు, పుల్లూరి మహేందర్, బూడిద సమ్మయ్య, పేరుక రవి, కుక్క అభినయ్, మాదిగ నాయకులు కోరారు.

## కరీంనగర్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన తిరుమలయ్యకు ఘన సన్మానం



**కరీంనగర్ రూరల్ మే 13 ( జనం సాక్షి )**
కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి. తిరుమలయ్య హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందడంతో పాటు బదిలీపై రిలీవ్ అవుతున్న సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి, ఎస్సైలు టి. నరేష్, లక్ష్మారెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని తిరుమలయ్యకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.తిరుమలయ్య తన సేవాకాలంలో క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించారని సీఐ ఏ. నిరంజన్ రెడ్డి కొనియాడారు. హెడ్ కానిస్టేబుల్‌గా కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



**సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కొండూరి రవీందర్ రావు**

**ముస్తాబాద్ మే 13 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో దత్త సాయి గార్డెన్స్ లో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ కట్ట బాపురావు, మాజీ సర్పంచ్ ఈసారి కృష్ణ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పొత్తూరులో ధాన్యం కొనుగోలు నిలిపివేత రైతులు ధర్నా.. ఎమ్మార్వో హామీతో విరమణ

**ఇల్లంతకుంట మే 13 (జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం అయినా కూడా వడ్లు కొనుగోలు చేయట్లేదు అని గ్రామ రైతులు అందరూ బస్టాండ్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలొ ఎమ్మార్వో రైతలతో మాట్లాడి ధాన్యం కొనుగోలు అయ్యేల లారీలు వచ్చేలా చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు సంతృప్తి చెంది ధర్నా విరమించడం జరిగింది.ఒకవేళ మళ్ళీ ఇలాంటి పరిస్థితి ఉంటే పెద్దఎత్తున రెండు రోజుల తర్వాత వంటావార్పుతో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని గ్రామస్తులు ఎమ్మార్వోకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలొ సర్పంచ్ పట్నం అశ్విని-శ్రీనివాస్ ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్ వార్డు సభ్యులు మౌనిక, మమత, చంద్రమౌళి, వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు

- ఉద్యోగులు..అధికారులు సమష్టిగా కృషి చేయాలి..
- ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్..




**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో ఉత్పత్తి..ఉత్పాదకత పెంపు లక్ష్యంగా మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ (ఎండీటీ) సమావేశాలు ప్రారంభించనున్నదని జీఎం డి.లలిత్‌కుమార్ తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి..ఉత్పాదకతను మెరుగుపరిచే లక్ష్యంతో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఆదేశాల మేరకు రామగుండం ఏరియా-1లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ (ఎండీటీ) సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయని జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు సింగరేణి ఆర్‌జీ-1 జీఎం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ పరిస్థితులు..సంస్థ లక్ష్యాలు..ఉద్యోగుల సంక్షేమం ప్రధానంగా ఉండాలని జీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నుంచి సూచనలు కూడా తీసుకుంటామన్నారు.ఓపెన్ మార్కెట్ విధానంలో ముందుకు సాగుతున్న ఈ సమయంలో సింగరేణి సంస్థ మరో వందేళ్ల పాటు విజయవంతంగా కొనసాగాలంటే ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉద్యోగుల సహకారంతో సంస్థ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోందని తెలిపారు.సంస్థ మనుగడ, అభివృద్ధి, భవిష్యత్ తరాలకు మరింత బలంగా నిలవాలంటే ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సంవత్సరం కూడా ఉత్పత్తి లక్ష్యాలు సాధించి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.ఈ సంవత్సరం కంపెనీ విజయవంతమైన ప్రస్థానంలో ఉద్యోగుల సహకారం కీలక పాత్ర పోషించాలని జీఎం పిలుపునిచ్చారు. ప్రతి విభాగం నుంచి వచ్చిన అద్భుతమైన ప్రదర్శన సంస్థ మనుగడకు బలంగా నిలిచిందన్నారు. గనుల్లో ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం,ఉత్పాదకతను పెంచడం, భారీ యంత్రాల (హెచ్ఈఎంఎం - యూజీఎంఎం) పని గంటలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కార్మికులు, ఉద్యోగులకు సూచించారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు పలు అంశాలపై ఈ బృందాలు క్షేత్రస్థాయిలో పని చేయాలని జీఎం పేర్కొన్నారు.మే 13 నుంచి 15 వరకు ఏరియా స్థాయి అధికారులు, యూనియన్ ప్రతినిధులు,ఉత్తమ కార్మికులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.టీమ్ సభ్యులు ఏరియా జీఎం నాయకత్వంలో ఈ అండ్ ఎం ఇంజనీర్, ఫైనాన్స్ హెడ్, పర్సనల్ హెడ్, ఐఇడి,క్వాలిటీ విభాగాల అధికారులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారని,ఈ అధికారులు గనుల సందర్శన చేస్తారని పేర్కొన్నారు.గనుల వారీగా ప్రత్యేక ప్రజెంటేషన్ల ద్వారా కార్మికులకు ప్రస్తుత అవసరాలను వివరిస్తామని తెలిపారు.మే 23 వరకు కొనసాగే ఈ ప్రత్యేక పర్యటనల్లో ఆర్‌జీ ఏరియాలోని జీడీకే. 1,3వ గనులు, జీడీకే.11వ గని, వర్క్‌షాప్ విభాగాల్లో విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తామని జీఎం పేర్కొన్నారు.కార్మికుల సలహాలు.. ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని లలిత్‌కుమార్ అన్నారు. విలేకరుల సమావేశంలో జీఎం లలిత్‌కుమార్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్‌రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఐఇడియ ఎస్‌ఇ రాజన్న, సీనియర్ పిఓ హనుమంతరావు,సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

## నీట్-2026 పేపర్ లీకేజీతో 23 లక్షల మంది విద్యార్థుల

# భవిష్యత్తు ప్రశ్నార్థకం

- ○ తెలంగాణ వ్యాప్తంగా 73 వేలమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం..
- ○ మాఫియాల చేతుల్లోకి పరీక్ష వ్యవస్థ..
- ○ బాధ్యుల పై సిబిఐ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి..
- ○ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ..




**గోదావరిఖని, జనంసాక్షి :** దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష రద్దు కావడం కేవలం ఒక పరీక్ష వైఫల్యం మాత్రమే కాదు, ఇది దేశ పరీక్షా వ్యవస్థ ఎంతగా మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోయిందో చూపించే ఘటన అని విద్యావేత్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని 'డిజిటల్ ఇండియా', 'పారదర్శక పాలన' అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటున్నా, అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్షల భద్రతను కాపాడటంలో మాత్రం పూర్తిగా విఫలమైందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం అయిన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే (నీట్-2026) పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణమైనదని , రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి ఈ లీక్ నెట్‌వర్క్ బయట పడినట్లు సమాచారం వచ్చిందని,వాట్సాప్ , టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని, తర్వాత అసలు ప్రశ్నాపత్రంతో వాటిలో 100కు పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని, పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అయిన డిమాండ్ చేశారు.దేశంలో ఇప్పటికే కార్పొరేట్ విద్యా వ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థు లపై ఇది మరో మోసపూరిత కుంభకోణం అని అన్నారు. పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం బయటకు రావడం, అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం, తదనంతరం పరీక్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందని స్పష్టం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయన్నారు . పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రనక, పగలనక కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, డబ్బు, అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయ జోక్యంతో కొందరికి ప్రశ్నాపత్రాలు చేరడం అత్యంత ప్రమాదకర పరిస్థితి అని ధ్వజమెత్తారు.

ఇది కేవలం పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్తును అమ్ముకునే విద్యా వ్యాపార మాఫియా కుట్రలో భాగం అని ఆరోపించారు.నీట్ -2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ ఽ సిబిఐ విచారణ జరపాలని, లీకేజీకి పాల్పడిన మాఫియా, మరియు అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ లో జరుగుతున్న అవినీతి, నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణులపై పూర్తిస్థాయి ప్రక్షాళన చేపట్టాలని, విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా బలమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధించాలని డిమాండ్ చేసారు.

తెలంగాణ రాష్టంలోనే 73వేల మంది విద్యార్థులు జీవితాలు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కుంభకోణం వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకరావాలని డిమాండ్ చేసారు.సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును కాపాడాలని అన్నారు.నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని దినేష్ డిమాండ్ చేసారు.

## ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ చీరలు

**ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..**



గోదావరిఖని, జనంసాక్షి : మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ ఇందిరానగర్‌లో బుధవారం నిర్వహించిన "ఇందిర మహిళా శక్తి ? ఇందిరమ్మ చీరల పంపిణీ" కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరు మీద ఉన్న ఇందిరానగర్ నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళల అభ్యున్నతి, కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా బలపడాలని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు చూపిస్తున్న ప్రేమ, అభిమానాలు, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనకు బలాన్నిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "మీ చిరునవ్వు బాధ్యత మేము తీసుకుంటాం" అన్న నినాదంతో ప్రజా సేవలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**51వ డివిజన్‌లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యటన**

## పారిశుద్ధ్య లోపాలపై ధ్వజం

### రామగుండం మున్సిపల్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగరంలోని 51వ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ బుధవారం ఉదయం స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. కాలనీలో పేరుకుపోయిన మురుగు నీరు, చెత్త సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గుడ్ మార్నింగ్ రామగుండంలో పైలట్..కో పైలెట్ ఎక్కడ?" అంటూ అధికారులను ప్రశ్నిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో , ప్రభుత్వ అధికారులు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం



**బాన్సువాడ మే 13 (జనంసాక్షి)**
బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ వి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవట్టి సాయిబాబా మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జాతీయ అర్హత పరీక్ష ప్రశ్నాపత్రం లీకై పరీక్షనే రద్దు చేయాల్సిన పరిస్థితి రావడం సిగ్గుచేటని అన్నారు.పగలు రాత్రి కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని పేర్కొన్నారు.గత సంవత్సరం లో జరిగిన ప్రశ్నాపత్రం లీక్ ఘటన నుంచి పాఠాలు నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఇదే పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. జాతీయ స్థాయి పరీక్ష నిర్వహణలో వరుస వైఫల్యాలు విద్యార్థులకు శాపంగా మారాయని అన్నారు.పరీక్షకు ముందు రోజే వందకు పైగా ప్రశ్నలు బయటకు రావడం వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేసిందని తెలిపారు. దేశవ్యాప్తంగా పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని చెప్పారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించాలని, ఇందులో ఉన్న వారెవరికైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు.అలాగే వీలైనంత త్వరగా పరీక్షను మళ్లీ పారదర్శకంగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని సూచించారు. ప్రశ్నాపత్రం లీకేజీపై పూర్తి బాధ్యత వహిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ఎర్రవట్టి సాయిబాబా డిమాండ్ చేశారు.

## జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన బాన్సువాడ నూతన ఆర్డీఓ



**బాన్సువాడ మే 13 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి గా ఏ. రవీందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని పరిపాలనా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలపై స్వల్పంగా చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల వరకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించినట్లు సమాచారం.అదేవిధంగా రెవెన్యూ శాఖ పనితీరును మరింత పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. భూసంబంధిత సమస్యల పరిష్కారం, ప్రజల ఫిర్యాదులపై వేగవంతమైన చర్యలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రవీందర్ రెడ్డి తెలిపారు.డివిజన్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో సాన్నిహిత్యంగా ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఛలో వర్షకొండ బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభ కరపత్రాల ఆవిష్కరణ



**కమ్మర్పల్లి మే 13(జనంసాక్షి )** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం రోజున ఛలో వర్షకొండ బ్లూఆర్మీ ఆవిర్భావ కరపత్రల ఆవిష్కరించిన మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకరి విజయ్ సంఘ సభ్యులు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబెద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో ఈనెల తేదీ15.05.2026 రోజున సాయంత్రం 6.00 గంటలకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా నిర్వహించే బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయాలని కోరారు.బౌద్ధ పౌర్ణిమ సందర్భంగా భారత సామాజిక సాంస్కృతిక విప్లవ కొనసాగింపులో భాగంగా నిర్వహించే ఛలో వర్షకొండ బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభను మండలంలోని అన్ని గ్రామాల బిసి ఎస్సి ఎస్టీ మైనార్టీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మహనీయుల ఆలోచన మార్గంలో ప్రయాణించి సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తూ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అంబెద్కర్ యువజన సంఘం కార్యదర్శి మేకల శ్రీకాంత్ క్రియాశీల కార్యవర్గ సభ్యులు దాసరి రాకేష్,సంజయ్,వినయ్, శ్రీకాంత్,నవీన్, రవిరాజ్,భారత్,భవిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి.. ధాన్యం సేకరణపై సమీక్ష చేసే తీరిక లేదా



**ఇల్లంతకుంట మే 13 (జనంసాక్షి)** ఇల్లంతకుంటలో మాజీ జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పత్తాలేకుండా పోయారు.ఇసుక క్యారీలపై ఉన్న శ్రద్ధ రైతుల ధాన్యం తరలించడంలో లేదని ఇసుక రవాణా బంద్ చేసి ధాన్యం తరలించాలనిఇందిరమ్మ రాజ్యం వస్తే రైతులను రాజులను చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగానే మిగిలి పోతున్నాయని రైతుల బ్రతుకులు ఆగమైపోతున్నాయని సిద్ధం వేణు అన్నారు.మరో పది రోజుల్లో రోహిణి కార్తె వస్తుందని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యుద్ధప్రతిపాదికన ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.ధాన్యం ఎక్కడికక్కడే పేరుకు పోయి ఉందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చుట్టపు చూపుగా ఇల్లంతకుంట లో నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఇటు వైపు తొంగిచూడటం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు రైతుల పట్ల కాస్తంత అయిన జాలి లేదని కొనుగోళ్లు సాగక... లారీలు రాక రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఎర్రటి ఎండలో అన్నమో రామచంద్ర అంటున్న కూడా ఎమ్మెల్యే కు కనికరం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు వేగ వంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులు ఇల్లంతకుంట మండలంలోని రైతులను పట్టించు కోకుండా ఉన్నారని...లారీల సమస్య తీర్చి వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వానికీ ఇసుక క్వారీల నుంచి లారీలతో ఇసుక తరలింపులో ఉన్న శ్రద్ధ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని మిల్లులకు తఫలించడంలో ఏమాత్రం సోయి లేదన్నారు. ఇసుక క్వారీలను బంద్ చేసి ధాన్యం తరలించాలని డిమాండ్ చేశారు. ఇల్లంతకుంట మండలంలోని రైతులు ధాన్యం, పొద్దుతిరుగుడు, మొక్కజొన్నలు కొనుగోలు చేసి తరలించాలని ధర్నాలుచేస్తున్నారని,అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికారులకు చలనం లేదన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి రెండు లారీలు పంపించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు చేరుకుపెల్లి రాజిరెడ్డి, ఉపసర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షుడు ఎండి.సాదుల్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్, రవిందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,చేరుకుపెల్లి ఇంద్రసేనారెడ్డి తోట తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పట్ల అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం..

**- ఆర్‌జీ-1 సేవాసమితి అధ్యక్షురాలు అనితా-లలిత్‌కుమార్..**



**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక జివిటిసి ఆవరణలో సేవాసమితి అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ సూచన మేరకు సింగరేణి ఆర్‌జీ-1 ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.సమాజంలో వేగంగా విస్తరిస్తున్న క్యాన్సర్ మహమ్మారి పట్ల ప్రజలను, ముఖ్యంగా మహిళలను చైతన్యపరచడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సేవాసమితి అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ సూచన మేరకు ఏరియా హాస్పటల్ డాక్టర్ సాహితీరెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణాలు ఊబకాయం, మద్యపానం, ధూమపానం,మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్ పట్ల ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళలు ఎప్పటికప్పుడు స్వయంగా పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గుర్తించాల్సిన లక్షణాలు శరీరంపై గడ్డలు ఏర్పడటం లేదా చర్మం రంగు మారడం.అకస్మాత్తుగా బరువు తగ్గడం.తీవ్రమైన నీరసం..అలసట.క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని, వ్యాధి పట్ల భయం వీడి అవగాహనతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జివిటిసి మేనేజర్ మాధవరెడ్డి, మురళీకృష్ణ, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష,సభ్యులు అంజలి, రజిత, కల్యాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



## నేటి నుంచే కొనుగోలు కేంద్రాల నుంచి మొక్కజొన్న తరలింపు..

**❑మొక్కజొన్న నిల్వకు అదనంగా 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం సిద్ధం ❑కలెక్టర్ కోయ శ్రీహర్ష..**

**❑తగినంత హమాలీలను ఏర్పాటు చేసి నిల్వ ప్రక్రియ వేగవంతం..❑- రంగాపూర్ ఐజి గోదాంలో మొక్కజొన్న నిల్వ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ.. ❑ అప్పన్నపేట ఎస్ఆర్ఆర్ రైస్ మిల్, కన్నాల గణపతి ఇండస్ట్రీస్ పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

**❑ మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలు సమన్వయంతో నిర్వహించాలి..**

**గోదావరిఖని, జనంసాక్షి:** జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా పెద్దపల్లి మండలం రంగాపూర్‌లో గల ఐజి గోదాంలో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మండలంలోని రంగాపూర్‌లో గల ధాన్యం గోదాములను పరిశీలించారు.అనంతరం అప్పన్నపేటలోని ఎస్.ఆర్.ఆర్ రైస్ మిల్‌ను తనిఖీ చేశారు.అలాగే పాలకుర్తి మండలంలోని కన్నాలలో గల గణపతి ఇండస్ట్రీస్‌ను పరిశీలించి మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రేపటి నుంచి పెద్దపల్లి జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి రంగాపూర్ ఐజి గోదాంకు మొక్కజొన్న తరలింపు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, పాలకుర్తి తహసీల్దార్ సునీత, డీటీసీఎస్ మహేష్, రవీందర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహ్మద్ ఇలియాస్**



**కామారెడ్డి ప్రతినిధి, మే 13 (జనంసాక్షి)** కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండలం భవానిపేట తండాలో నిర్వహించిన శ్రీ శ్రీ జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ హాజరయ్యారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు, యువత, మహిళలు ఘన స్వాగతం పలికి సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూభవానిపేట తండాలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన చూపిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సేవా భావం, పరస్పర గౌరవం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. తండా ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం పట్ల నమ్మకం ఉంచి సహకరించాలని కోరారు. యువత సమాజ సేవలో ముందుండాలని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే సమాజం బలపడుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాసరెడ్డి, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, నౌసి లాల్ నాయక్, స్థానిక సర్పంచులు, బాశెట్టి నాగరాజ్, కొయ్యల భూమయ్య, అంజయ్య, జగడం నరసింహులు గోపాల్ రెడ్డి, మజార్, ఇంతియాజ్, సమరసింహారెడ్డి, తిరుపతి గౌడ్, గంగయ్య, రాజు, రవీందర్ రెడ్డి, పెరమండ్ల నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి కేంద్ర ప్రభుత్వానికి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సోయి కూడా లేదు

**ముస్తాబాద్ మే 13 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం అసమర్థత కారణంగా ప్రశ్న పత్రం లీకేజీ అయ్యింది.బావి భారత వైద్య అధికారులు కావాలనుకున్న విద్యార్థులు కలలను కేంద్ర ప్రభుత్వం చిదిమివేసింది.కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలు ఆడుతుంది.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైంది.ఈ నెల 3 న రాజస్థాన్ లో పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు కావడం వల్ల విద్యార్థులు తీవ్ర విచారణ వ్యక్తం చేస్తున్నారు.ఏకంగా ప్రశ్న పత్రం పరీక్షకు ముందు రోజే లీక్ కావడం వ్యవస్థలో ఉన్న దారుణమైన లోపాలను బయటపెట్టింది.దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా 71 వేల మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను కేంద్ర ప్రభుత్వం తీవ్ర మానసిక క్షోభకు గురిచేసింది.నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలి.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పేపర్ లీక్ కావడం వారి వైఫల్యానికి నిదర్శనం.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నోటిఫికేషన్ ఇచ్చిన దాఖలలు లేవు ఒకవేళ ఇస్తే పరీక్షలకు ముందే లీకేజి ల పర్వం.బీజేపీ కేంద్ర ప్రభుత్వనికి పకడ్బదినీగా పరీక్షలు నిర్వహించాలని



సోయి కూడా లేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాల నియామకం చేపడితే ఒక్క పేపర్ కూడా లీక్ కాలేదు.

**ఆది మా ప్రభుత్వ సమర్ధతకు నిదర్శనం**

మోదీ మూడవ సారి ప్రధాని అయ్యాక పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు.మొన్నటి సభలో మోదీ బంగారం కొనద్దు వంటి రకరకాల ఆంక్షలు పెడుతున్నారు. ఈ ఆంక్షలు వారి చేతకాని తనానికి నిదర్శనం.కేంద్రంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన వస్తుంది. చట్టం తన పని తాను చేసుకుపోతుంది

**కేంద్ర మంత్రి బండి సంజయ్ చట్టానికి సహకరించాలి**

విచారణకు సహకరిస్తే జరిగిన తప్పు ఒప్పులు తెలుస్తాయి.కానీ భావోద్వేగంతో ప్రసంగాలు చేయడం కాదు.తన కొడుకు తప్పు చేస్తే శిక్షించాలని వారి అంటున్నారు.చట్టానికి అప్ప చెప్పినప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుంది.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ కో–కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి , పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు , మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి , జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదునూరి భానుచందర్, రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను కుమార్ ఎద్దండి మహేందర్, ఆగుళ్ల రాజేశం ,మామిండ్ల ఆంజనేయులు, పోతారం వంశీ ,నవీన్, బండారి సాయి తుపాకుల శ్రీనివాస్, కాంపల్లి శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టెలు అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి, మే 13 (జనంసాక్షి)**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో పాల్వంచ మండల్ భవానిపేట గ్రామానికి చెందిన పాతూరి చంద్రకళ – పర్శ గౌడ్ కూతురు (లక్ష్మీ భవాని) పెళ్లికూతురి తల్లి , కుటుంబ సభ్యులు ఇంట్లో ఆర్థికంగా ఇబ్బందులు ఉండగా వారు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని సాయం కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లికూతురు ఇంటికి వెళ్లి పుస్తె మట్టలు అందజేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి,జూలూరి సుధాకర్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, సాయిబాబా, శంకర్రావు,బల్ల శ్రీనివాస్ అరుణ్, ఉన్నారు.

## ఇంద్రమ్మ రాజ్యంలో ఇంద్రమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ భూక్యా రాజు

**ముస్తాబాద్ మే 13 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండలం మోర్రపూర్ గ్రామం లో బాధవత్ సుజాత రమేష్ గారి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్ గృహప్రవేశం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి , పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అధ్యక్షులు తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ వెలముల రాంరెడ్డి , ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శీల ప్రశాంత్, బండారి సాయి, తదితరులు పాల్గొన్నారు.



## పోచారం గ్రామంలో గడ్డివాము దగ్ధం తప్పిన పెను ప్రమాదం

**ఎడపల్లి, మే 13 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం పోచారం మాజీ సర్పంచ్ కోల ఇంద్రకరణ్ ఇంటి ముందర మాజీ సర్పంచ్ అశోక్ సింగ్ కు చెందిన గడ్డి వాముకు నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అగ్ని ప్రమాదం జరిగింది. అయితే సకాలంలో అగ్నిమాపక అధికారులు వచ్చి మంటలను ఆర్పడంతో మాజీ సర్పంచ్ కోల ఇంద్రకరణ్ ఇంటి ముందర గల వాహనాలతో పాటు ప్రజలకు సైతం పెను ప్రమాదం తప్పింది. ఈ మేరకు ప్రమాదానికి గల కారణాలను గ్రామస్తులు విశ్లేషిస్తున్నారు.

## ప్రజల దహార్తి తీర్చడానికి బోరు మోటర్ ప్రారంభం

**ఎల్లారెడ్డిపేట, మే 13, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని 10వ వార్డులో బోరు వేసి మోటర్ బిగించి మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం గౌస్, సర్పంచ్ దొమ్మటి నర్సయ్యలు బుధవారం ప్రారంభించారు. మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మాట్లాడుతూ నారాయణపూర్ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ప్రతి వార్డులో బోరు వేసి మోటర్ బిగించి ప్రజల దహార్తి తీరుస్తున్నందుకు ధన్యావాదాలు తెలిపారు. ఇప్పటికే ఆరు వార్డులలో బోర్లు వేసి మోటర్లు బిగించగా మరో నాలుగు మోటర్లు బోర్లకు కొత్తగా బిగించడం జరిగిందన్నారు. నారాయణపూర్‌లో నీటి ఎద్దడి లేకుండా చూస్తున్న పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికలో ఈ వార్డుకు బోరువేస్తానని వాగ్దానం చేయడం జరిగిందని దాని ప్రకారమే బోరువేసి మోటర్ బిగించడం జరిగిందని సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య తెలిపారు. బోరును కాపాడుకోవల్సిన బాధ్యత వార్డు ప్రజలపైననే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసుదన్‌రెడ్డి, వార్డు సభ్యులు, పద్మ సాయి కృష్ణ, దివ్యబారతి, జెల్ల రవి, ఎస్‌కె సమ్మద్ బాలు, నాయకులు షేక్ గౌస్, సిరిపురం మహేందర్, జెల్ల గణేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ్ రమణారావు

**సుల్తానాబాద్,మే 13(జనంసాక్షి) :**

గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండలంలోని బొంతకుంటపల్లి నరసయ్య పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేశారు. బొంతకుంటపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు. అంతేకాకుండా సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావును లింగంపల్లి కొమురయ్య, కొండ్ర,స్వరూప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ ప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ బొంతకుంటపల్లి గ్రామంలో ఇప్పటివరకు 40 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు,సర్పంచులు శ్రీరంగారావు,జూపల్లి తిరుమలరావు,చిలుక సతీష్,లింగంపల్లి కొమురయ్య,ఎంపీడీవో దివ్యదర్శనరావు, పంచాయతీరాజ్ ఏఈ సచిన్ తో పాటు కొండ్ర స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



## పోతుగల్ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యేలు

**ముస్తాబాద్ మే 13( జనంసాక్షి)**



ముస్తాబాద్ మండలం పోతుగల్ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ కూతురు పెళ్లికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కొండూరు రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ పంతులు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కానమేని చక్రధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ,పోతుగల్ సింగల్ విండో చైర్మన్ తన్నీరు బాపూరావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు కత్తెర దేవదాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కొమ్ము బాలయ్య, సాకలి రమేష్, కొమ్మేట రాజు, సడిమెల ఎల్లం, చుంచు బాబు, చుంచు మల్లన్న, పెద్ది గారి దేవరాజు, ఓరగంటి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రాజన్న సిరిసిల్ల జిల్లా వివిధ మండలాల గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల మండల అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సుల్తానాబాద్ కోర్ట్‌కు హాజరైన బిజెపి నాయకులు

**సుల్తానాబాద్,మే 13(జనంసాక్షి) :**
ముస్సిపాలిటీలోని సుగ్లాంపల్లి ఇతర వడ్ల కొనుగోలు ఐకెపి కేంద్రాలలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఆరుగాలం, పనిచేసి పండించిన పంట ఐకెపి కేంద్రంలో, తాలు పేరుతో రైతులకు నష్టం జరుగకుండా బిజెపి నాయకులు అండగా నిలబడి ఎటువంటి కటింగ్ లేకుండా వెంటనే వడ్లు కొనుగోలు చేయాలని, 2023 ఏప్రిల్ మాసంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యములో బిజెపి నాయకులు, రైతులు చేసినటువంటి ఐకెపి కేంద్రం పరిశీలన, రాస్తారోకోలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా ఐపిసి సెక్షన్ 143,341,149 ల పేరుతో అక్రమంగా, అన్యాయముగా కేసు నమోదు చేసి విచారణకు కోర్టుకు వెళ్లడం జరిగిందని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. కోర్టుకు హాజరైన బిజెపి నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు రావుల రాజేందర్, పెద్దపల్లి జిల్లా బిజెపి నాయకులు పోల్సాని సంపత్ రావు, తంగెళ్ళ రాజేశ్వరరావు, దాడి సంతోష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బెజ్జంకి దిలీప్, ఉప్పు కిరణ్, కొల్లూరి సంతోష్, ఉషణ అన్వేష్, వేగోలం మల్లికార్జున్ తదితరులు హాజరైనారు.

### సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎలిగేడు మండల ప్రజా ప్రతినిధులు



**ఎలిగేడు,మే 13(జనంసాక్షి) :**
విద్యా వారోత్సవాలపై కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు, ప్రభుత్వ పాఠశాలల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎలిగేడు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు,విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎలిగేడు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలల్లో మౌలిక వసతులు,అవసరమైన అభివృద్ధి పనులు,విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై జిల్లా కలెక్టర్ కోయ హర్ష కు,జిల్లా విద్యాశాఖ అధికారి శారద తదితరులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల విద్యాధికారి నరేంద్ర చారి,సర్పంచులు కప్పల ప్రవీణ్,మారం కొమురయ్య,కవ్వంపెల్లి బాలయ్య,సిద్దు తిరుపతి,పల్లెర్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మారుతి మందిరంలో అన్న ప్రసాద భవనంకు శాంతి పూజ

**బోధన్, మే 13 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో నూతనంగా ఆలయం వెనుక భాగంలో నిర్మించిన అన్న ప్రసాద భవనం వాస్తు శాంతి పూజను బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అన్న ప్రసాద భవనం వాస్తు శాంతి పూజ దాత నరసింహారావు శ్రీకృష్ణ సైకిల్ స్టోర్ కుటుంబ సభ్యులచే ఆలయ అర్చకులు ప్రవీణ్ కుమార్ శర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నాయకం రాములు పాల్గొన్నారు.



## సింగరేణి యాజమాన్యంతో.. గుర్తింపు సంఘం జరిపిన సమావేశంలో కీలక నిర్ణయాలు

**- వెల్లడించిన ఎఐటీయూసీ ప్రధాన నాయకులు సీతారామయ్య, రాజ్‌కుమార్..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులతో డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారంపై యాజమాన్యం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.సమావేశంలో గుర్తింపు సంఘం ప్రధాన నాయకులు కార్మికులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, యాజమాన్యం సానుకూలంగా స్పందించి ఈ క్రింది హామీలు ఇచ్చిందని ఎఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు.మెడికల్ బోర్డును ఒక నెలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.సొంత ఇంటి పథకంపై వచ్చే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి అమలు విధానాలు ఖరారు చేస్తామని తెలిపారు.పెర్క్స్ పై ట్యాక్స్ సమస్యను వచ్చే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి అమలు చేస్తామని పేర్కొన్నారు.కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేసిన వెంటనే క్వార్టర్ వెకేషన్ సర్టిఫికేట్ జారీ చేస్తామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న 337 మందికి పైగా డిపెండెంట్‌లకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.గనులపై డిపెండెంట్ ఉద్యోగాల దరఖాస్తులను కేసు వారీగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లిన కార్మికుల వైద్య బిల్లులను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.మూడు సంవత్సరాల నిబంధనకు సంబంధం లేకుండా ఖాళీలు ఉన్నచోట వెంటనే ట్రాన్స్‌ఫర్లు చేస్తామని తెలిపారు.మారుపేర్ల సమస్య ప్రభుత్వ స్థాయిలో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు.అండర్‌గ్రౌండ్ అలవెన్స్ కట్టింగ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.డిస్మిస్ అయిన ఇతర కార్మికుల సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.ఆసుపత్రుల్లో ఆధార్ వివరాలు మారిన వారికి సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.ఓవర్‌మన్‌లకు పెండింగ్ ప్రమోషన్లు మంజూరు చేస్తామని తెలిపారు.అన్‌ఫిట్ అయిన మైనింగ్, ట్రేడ్స్‌మెన్ కార్మికులకు తగిన సూటబుల్ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.రిటైర్డ్ కార్మికులకు నిలిపివేసిన లాభాల వాటా,దీపావళి బోనస్ పీఎల్‌ఆర్ చెల్లించేందుకు అంగీకరించారు.గోల్డెన్ హ్యాండ్‌షేక్ లేదా వీఆర్‌ఎస్ లాంటివి అమలు చేయబోమని డైరెక్టర్ స్పష్టం చేశారు.కాంట్రాక్టు కార్మికులు జనరల్ సమ్మెలో పాల్గొన్న వాళ్లకి పీనల్ వెజ్ కట్టింగ్ నిలిపివేస్తామన్నారు.

అదనంగా, మిగిలిన కీలక సమస్యలను త్వరలో సీఎండీ మరియు డైరెక్టర్ (పర్సనల్) స్థాయిలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు.ఈ డైరెక్టర్-పాతో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్,అడిషనల్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించాలి సాలూర ఎంపీడీవో శ్రీనివాస్

**బోధన్, మే 13 (జనంసాక్షి):** సాలూర మండలంలోని గ్రామాలలో నీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం సాలూర ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న జాతీయ కుటుంబ సంక్షేమ పథకం పై ప్రతి ఒక్కరికి పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గ్రామాలలో మంచినీటి వసతి, పారిశుద్ధ్యం, పన్నులను వసూలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల వేగాన్ని పెంచడంతోపాటు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులలో కూలీల సంఖ్యను మరింత పెంచాలని, చనిపోయిన వారి రికార్డులను పరిశీలించాలని ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలములోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## హంగు లు ఆర్భాటాలకు వెళ్లకుండా మానసిక వికలాంగుల కేంద్రంలో రాపోలు కీర్తన బర్త్ డే

**సుల్తానాబాద్,మే 13(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణం లోని వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మడక గ్రామానికి చెందిన రాపోలు అన్నపూర్ణ బాపురావుల కూతురు కీర్తన పుట్టినరోజు వేడుకలు హంగులు,ఆర్భాటాలకు వెళ్లకుండా కొందరు కడుపు నింపాలి అనే సదుద్దేశంతో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం బిర్యానీ లాంటి నీసు పదార్థాలు కాకుండా, పండ్లు ఫలాలతో సుల్తానాబాద్ లోని వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలోని పిల్లలకు పండ్లు ఫలాలతో వారి కడుపు నింపి తృప్తిని పొందారు. కేంద్రంలోని దివ్యాంగులు వికలాంగులు జన్మదిన శుభాకాంక్షలు కీర్తన అని మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాపోలు అన్నపూర్ణ బాపురావు, వారు కీర్తన రాలేని పరిస్థితిలో ఉన్నా కూడా పండ్లు ఫలాలను పంపించి తన కూతురు బాగుండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కీర్తన, కుటుంబీకులు రాకున్నా, రౌతు రమేష్ స్రవంతి లు విద్యార్థులకు పండ్లు ఫలాలు పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# భవానిపేట్ ఇన్చార్జి సర్పంచ్‌గా మాగిరి లింగారం

### దీర్ఘకాలిక సెలవులలో సర్పంచ్, ఉప సర్పంచ్

**బోధన్, మే 13 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం భవానిపేట్ ఇన్చార్జి సర్పంచ్ గా గ్రామపంచాయతీ రెండవ వార్డు మెంబరు అయినా మాగిరి లింగారం ను నియమిస్తూ మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి డి శ్రీనివాస్ రావ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ప్రస్తుత సర్పంచ్ పి నాగేంద్ర, ఉప సర్పంచ్ పి వెంకటేశ్వర్ రావులు ఈ నెల 11 వ తేదీ నుండి ఆగస్టు 4వ తేదీ 2026 వరకు తమ వ్యక్తిగత కారణాల దృష్ట్యా సెలవులపై వెళ్లనున్నందున వారి అభ్యర్థన మేరకు వారికి సెలవులు మంజూరు చేస్తూ నూతనంగా రెండవ వార్డ్ మెంబర్ అయిన మాగిరి లింగారం ను ఇన్చార్జి సర్పంచ్ గా కొనసాగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 4వ తేదీ 2026 వరకు సదరు మాగిరి లింగారం గ్రామపంచాయతీకి సంబంధించిన చెక్కులపై ఇతర అభివృద్ధి పనులపై పూర్తి అజమాయిషి కలిగి ఉండడంతో పాటు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోనున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రాధా రాణి నూతన ఇంచార్జి సర్పంచ్ మాగిరి లింగారంకు జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాగిరి పోశెట్టి, గంగాధర్, గ్రామస్తులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలే మనందరి ప్రాధాన్యత

○గ్రామంలోని ప్రతీ విద్యార్థికి విద్యను అందించేందుకు

○సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలి

○డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు




**బోధన్, మే 13 ( జనంసాక్షి) :** గ్రామంలోని ప్రతీ విద్యార్థికి విద్యను అందించడంతో పాటు బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనకు నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలని బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను పురస్కరించుకొని ఎడ్యుకేషన్ వీక్ లో భాగంగా బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య ఆధ్వర్యంలో బుధవారం బోధన్ పట్టణ శివారులోని లయన్స్ కంటి ఆసుపత్రి ఆవరణలో నియోజకవర్గంలోని సర్పంచులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అందులో భాగంగా ఎడ్యుకేషన్ వీక్ ఏర్పాటు చేసి సర్పంచులకు ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండడంతో పాటు విద్యను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు ఎంతో నిష్ణాతులై ఉంటారని అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలన్నారు. ముఖ్యంగా సర్పంచులు తమ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరును పట్టించుకోవడంతో పాటు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాల సమకూర్చుటకు సర్పంచులు ముందుకు రావడంతో పాటు విద్యార్థులకు మంచినీటి వసతి, మరుగుదొడ్డి పంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల పై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా గ్రామాలలోని సర్పంచులు ప్రజలను చైతన్య పరచేందుకు సమయం కేటాయించాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో బీద విద్యార్థులు చదువుకోనిందున చదువుకోవడం జరుగుతుందని అందువల్ల వారికి అవసరమైన అవసరాలను తీర్చేందుకు దాతల సహకారం సమకూర్చి సర్పంచులు గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రతి విద్యార్థికి విద్యను అందించే విధంగా ఆయా గ్రామాలలోని సర్పంచులు కృషిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీడీవో కిషోర్ కుమార్, సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, సాలూరు మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజూష, బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ, బోధన్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఎడపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్, ఎంపీడీవోలు, ఎంఈఓలు, సీఆర్పీలు, సర్పంచులు పాల్గొన్నారు.





## గ్రామ ప్రజల దాహం తీరుస్తున్న సర్పంచ్ సునీత

**ముస్తాబాద్ మే 13 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో తాగునీటి ఎద్దండి ఉన్నందున ప్రజలకు నీటి సమస్య రాకుండా ముందస్తుగా అంబేద్కర్ వద్ద ఉన్న బోరు బావిలో 5 హెచ్ పి పంపు కొత్త మోటర్ బిగించి గ్రామ ప్రజలకు తాగునీరు అందించిన గ్రామ సర్పంచ్ చిట్టి సునీత వెంకట నరసింహారావు, గ్రామస్తులు సర్పంచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటకర్ల ప్రభాకర్, వార్డు సభ్యులు ఎదునూరు శ్రీలత శ్రీనివాస్, సాకలి బాబు, గ్రామ యువకులు, వంగూరు దిలీప్, మెరుగు వెంకటేష్, జాంపల్లి హరీష్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ప్రతిష్టలో పాల్గొన్న శ్రీను బాబు



**మంథని, ( జనంసాక్షి ) :** ఎద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన భూలక్ష్మి మహాలక్ష్మి సహిత బొడ్రాయి స్థిర ప్రతిష్ట, పెద్దమ్మ తల్లి, పోచమ్మ కొలుపు మహోత్సవ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దుద్దిళ్ల శ్రీను బాబు గ్రామ దేవతల ఆశీస్సులు తీసుకుని గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అలాగే గ్రామ దేవతల పూజలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

### గూడు లేని నిరుపేద కుటుంబాలకు

## గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ..

**గంభీరావుపేట మే 13 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలం లోని కురుదు లింగంపల్లి గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద నిర్మించబడినటువంటి గృహాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ పేద ప్రజల కళ్ళలో ఆనందాన్ని చూడడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ ఆర్థిక భారం ఉన్నప్పటికిని ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని ఇటువంటి ప్రభుత్వానికి పేద ప్రజలందరూ అండగా ఉండాలని ఆశీర్వదించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భూమక్క బలరాం రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నుస్రతుల్లా హుస్సేని , సాయిలు,దేవయ్య తదితరులు పాల్గొన్నారు...



## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

### శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే



**గంభీ రావుపేట మే 13 (జనంసాక్షి);** హిందూవుల ఆరాధ్యదైవమైన గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందినశివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 19న జాతీయ సెలవు దినంగా ప్రకటించే విధంగా ప్రధాని నరేంద్రమోదీకి బీజేపీ రాష్ట్ర శాఖ పక్షాని విజ్ఞప్తి చేయాలని ఆయన కోరారు. ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన ఆదివారం హైదరాబాద్ వస్తున్న సందర్భంగా ప్రధానిని కలిసి వినతి పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ లో గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించే విధంగా గోమాత బిల్లును పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## జనగణనపై ప్రజలకు అవగాహన

### ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలను విధిగా అందించాలి..

### తాసిల్దార్ డి.మారుతీ రెడ్డి

**గంభీర్రావుపేటమే 13(జనంసాక్షి);** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు తహసిల్దార్ మారుతీ రెడ్డి అధ్యక్షతన జనగణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన లో భాగంగా ఈనెల 11 నుండి ఇంటింటి గణన ప్రారంభించడం జరిగిందని దీనికి మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలతో పాటు కుటుంబ వివరాలను ఇంటింటికి వచ్చి వివరాలు సేకరించి ఎనిమరేటర్ లకు ఇచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఆర్ ఐ ప్రశాంత్ సూపర్వైజర్లు ఏ సుజాత, ఎన్ లత, కంప్యూటర్ ఆపరేటర్ దేవరాజులతోపాటు ఎన్యూమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

